అంతమంది నిరుద్యోగులను బర్మా సరిహద్దు నేటితేదయను బర్మా అసెంబ్లీచెంబరుముందు చేరి "మాకు ఉద్యోగము కావలెను" అని కేకలువేయ నారంభించిరి. పోలీసువారు వారిని పంపివేసిరి.

మా చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో చందా నంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు. తమ సోఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

నో:— చందాకాగితము తమకుపంపుపట్రా పైన వుండును.

లండనులో షేక్స్పియరు శకుంతల నాట్య
ప్రదర్శనము

—

ఫిబ్రవరి ట్యాక్సీలో [illegible] కాళిదాసు శకుంతలను [illegible] పంపోసోయి [illegible] నాట్య [illegible] ప్రదర్శనము [illegible] ఆక్ర్ఫర్డు మార్చి [illegible] నాడు లండనుచేరి [illegible] వాయిస్ [illegible] లో [illegible] ఆరవ [illegible] హౌస్ [illegible] వచ్చియుండిరి [illegible] ఈనవయువకులు [illegible] వారము [illegible] లో నాట్యప్రదర్శనముల నొసగెదరు.

—

అబిసీనియాలో ఘోరములు

—

ఇటీవల అబిసీనియాలో ఇటలీరాజప్రతినిధియగు జనరల్ గ్రాజియానిగారిని చంపదలచిన అబిసీనియులు ప్రయత్నించగా ఇటలీసైనికులు వారలను [illegible] ముగ దుకము మాడి నగరములో [illegible] చేసియుండిరని వార్తలువచ్చియుండెను గదా! నిజముగా కూడా ఇటాలీయుల సైనికులు మహా క్రూరకృత్యముల నొనర్చిరని బ్రిటిషుప్రభుత్వము వారికి [illegible] బ్రిటిషురాయబారికి తెలిసిన సమాచారమును బట్టి రూఢియైనది. ఈసంగతిని మార్చి [illegible] తేదినాడు పార్లమెంటులో ఒకసభ్యునియొక్క ప్రశ్నకు జవాబిచ్చుచు మంత్రి తెలియజేసి, చాలవిచారపడెను.

—

బ్రిటిషుసామ్రాజ్య మహాసభ

—

ఇది లండనులో ౧౪ మేనెలు [illegible] ప్రధానమంత్రి ౧౧ మార్చినాటి పార్లమెంటుకొమన్సుసభలో ప్రకటించినారు. ఈసభలో [౧] విదేశాంగ [illegible], [illegible] (౨) రాజ్యాంగవిషయములు, [౩] వ్యాపారము, ఓడరేవులు విమానయాత్ర ఇత్యాదివిషయములు ఆలోచింపబడును. మనభారతదేశపక్షమునపోవువారు మాత్రమే ప్రజాభిప్రాయము ప్రకటించరు కాంది!

—

బాల్డ్విను గారు మంత్రిపదమునుండి విరమించుట

—

లండను మార్చి ౧౦:—

మే [illegible] ప్రాంత్యమున బాల్డ్వినుగారు ప్రధానమంత్రి ఉద్యోగమును మానుకొనెదరని రూఢిగ తెలియుచున్నది. [illegible] తేదివరకు [illegible] నిర్ణయించుకొన్న [illegible] బాల్డ్వినుగారు, రామ్సే మెక్డొనాల్డుగారు ప్రభువు అయ్యెదరనియు, నెవిల్లి చేంబర్లేనుగారు ప్రధానమంత్రియగుదురనియు సర్ శామ్యూల్ హోరు లేక [illegible] మానుగారు [illegible] యయ్యెదరనియు ఊహింపబడుచున్నది.

—

లండనులో చక్రవర్తి [illegible] పట్టాభిషేకము

—

సామ్రాజ్యయువకుల సమావేశమున కేర్పాట్లు

—

న్యూఢిల్లీ మార్చి ౭:—

ఇండియా ప్రభుత్వము చే [illegible] యొక్క ప్రకటన యిట్లున్నది:—

లండనులో రాజు గారి పట్టాభిషేక [illegible] మన సామ్రాజ్యములోని అన్ని భాగముల యువకులను సమావేశపరిచి, సామ్రాజ్యమునందు [illegible] కొరకు [illegible] చున్నది. [illegible] యుటెనిగాని [illegible] సామ్రాజ్య [illegible] ఫెలోషిప్ [illegible] లను, యువకుల [illegible] ఏర్పాటు చేయుచున్నారు. [illegible] సంవత్సరముల [illegible] వయస్సులో [illegible]

—

దక్షిణాఫ్రికాలో తెల్లవారల గర్వచర్యలు

—

బొంబాయి, మార్చి ౭

దక్షిణాఫ్రికాలో యూరోపియనులకు, ఆసియాఖండీయులకు మధ్య వివాహముల నిషేధించుటను, యూరోపియులు కానివారిచే యూరోపియులు నియమింపబడుట నిషేధించుటను, ట్రాన్సువాలులో ఆసియావారలు వివాహమాడిన యూరోపియను రంగు జాతి లేక మలయా స్త్రీలును, అట్టివివాహమువలన జన్మించిన పిల్లలును స్థిరాస్తిని సంపాదించ కూడదని నిషేధించుటకును, దక్షిణాఫ్రికా యూనియన్ పార్లమెంటులో నిప్పుడు ప్రవేశపెట్టబడిన చట్టములను నిరసించుచూ, ఇంపీరియల్ యిండియను సిటిజనుషిప్పు అసోసియేషనుయొక్క కొన్నిలుగా నిండిన తీర్మానమును యీసంఘముయొక్క అధ్యక్షుడగు సర్ పురుషోత్తమదాసు ఠాకూర్ దాస్ గారు యిండియా ప్రభుత్వమునకు తంతిద్వారా పంపిరి.

ఈబిల్లులు భారతజాతి నవమానించుట కుద్దేశింపబడినవనియు, దీనిని బ్రిటిషుప్రభుత్వము మాటుచు నూరకుండినచో, రాజకీయముగ చెడుఫలితము గలుగక తప్పదనియు, యిండియాప్రభుత్వమువారు బ్రిటిషుప్రభుత్వముయొక్క దృష్టికి తేవలెనని కోరబడెను. ఈబిల్లులు శాసింపబడకుండుటకు ఇండియా ప్రభుత్వము పట్టుపట్టవలెననియు, యీబిల్లుల నెదిరించిన హాఫ్ మేయరుగారి అభిప్రాయములో దక్షిణాఫ్రికాలో వ్యాపారబుద్ధిగలవారందరు నేకీభవించుదురనియు కాబట్టి ఇండియాప్రభుత్వము పట్టుబట్టినచో యీబిల్లును విడచిపెట్టవలెననియు ఈసంఘ అభిప్రాయపడుచున్నది.

[అ. ప్రె.]

—

చైనాలో జపానుకు బ్రిటిషువారితో పోటీ

—

టోకియో, మార్చి ౭:—

జపాను దేశపు ప్రభుత్వశాసనసభలో అడుగబడిన కొన్నిప్రశ్నలకు జపాను విదేశాంగమంత్రి మిస్టర్ సాటోగారు ఈరీతిగా చెప్పిరి:—

అనేక ప్రాంతములలో బ్రిటిషువారితో జపానుకు వర్తకరంగమునందు పోటీసంభవించుచున్నది. ముఖ్యముగా చైనాలోనే యీపోటీ ఎక్కువగానున్నది. ప్రస్తుత పరిస్థితులలో జపానుదేశము యితరరాజ్యాలతో సమాధానముగా నుండుటకు ప్రయత్నింపవలసియున్నది. ఎవరికిని [illegible] కారణము లేవపనులను జపాను చేయరాదు.

చైనాకు రష్యాకు ఏర్పడిన మైత్రియుతో [illegible] చైనాకు జపానుకు మధ్య వ్యవహారములు స్తంభించినవి. ఈసంబంధము పోవలెను. వ్యవహారములు యథాస్థితిలో నుండినయెడల ఇరుపక్షములకు లాభముకలదు. నష్టము కలుగదు.

ఇతర దేశాలతో పాటు సమానప్రతిపత్తి తమకు ఉండవలెనని చైనా కోరుచున్నది. కాబట్టి పరస్పర మర్యాదకొరకును, సమానప్రతిపత్తి కొరకును అత్యమించి చైనావారు తిరిగిరాయ [illegible] సాగించవలెను.

—

[illegible] జాతిసమితిలో చేరుట

—

జెనీవా: మార్చి ౭

[illegible] చేరదలంచినట్లుగా [illegible] తంతివార్త చేసినది. [illegible] రాజ్యాల [illegible] కార్యాలయము [illegible]

నూతనప్రధాన న్యాయమూర్తి నియామకము

అడ్వకేటు సంఘమువారి అసమ్మతి

మదరాసు: మార్చి ౭:—

మదరాసు అడ్వకేట్ల సంఘముయొక్క ప్రత్యేకసభ నేటిమధ్యాహ్నము శ్రీ. యస్. శ్రీనివాసఅయ్యంగారి అధ్యక్షతను జరిగి యీ క్రిందితీర్మానము ఆమోదింపబడెను.

మద్రాసు హైకోర్టు ప్రధానన్యాయమూర్తి స్థానమునకు నియామకము గావించువిషయమై యీ సంఘమువారు గావించిన విన్నపములను ప్రజలఅభిప్రాయములను త్రోసివేసి, ఇండియా కార్యదర్శి గావించిన నియామకముపట్ల యీ సంఘము మనఃపూర్వకముగ ఖండించి అసమ్మతిని తెలుపుచున్నది. యీ విషయమున రాష్ట్రీయ నూతన అసెంబ్లీ తగినచర్యను గైకొనునని సంఘము ఆశించుచున్నది

బ్రాన్సుసంరక్షణఖర్చులకు ఋణము

పారిసు: మార్చి ౯:—

బ్రాన్సు సంరక్షణ ఖర్చులకుగాను పెద్దమొత్తములు ఋణము చేయుటకు ప్రభుత్వమువారికి అధికారమివ్వవలయునని ఆర్థికసభ్యుడు నేటిదినము ఒకబిల్లును బ్రాన్సు పార్లమెంటుసభలో ప్రవేశపెట్టిరి. పార్లమెంటు ఆర్థికస్థాయిసంఘమువారు బిల్లును ఆమోదించియున్నారు.

ప్రధానమంత్రి ...గారు బిల్లుపై మాట్లాడుచు ౧౩౦౦౦ లక్షల ఫ్రాంకులుకన్న ఎక్కువ మొత్తమును వ్యయపరుపకూడదని ప్రభుత్వమువారిచే నిశ్చయమైయున్నది అనిరి. కొంతచర్చ జరిగినపిమ్మట బిల్లునకు అనుకూలముగ ౪౭౦ మంది, ప్రతికూలముగ ౪౬మంది సభ్యులు వోటునిచ్చిరి.

ఫాసిస్టుసంఘము బలపరచుయత్నము

రోములో: మార్చి ౯ వ తేది ఫాసిస్టు సంఘమువారు స్వపక్షమునకు సంబంధించిన విషయములగురించి ౩ గంటలకాలము చర్చించిరి. ఫాసిస్టు సంఘములందు ప్రస్తుతము ౧౦ లక్షలమంది సభ్యులున్నారని కార్యదర్శి సభవారికి తెలిపిరి. ఇంకను సభ్యులసంఖ్యను అధికము చేయవలయునని యూ, ఆర్థికసంఖ్యను అధికము చేయవలయుననియూ, ఆర్థికవాణిజ్య పారిశ్రామిక సమస్యలను ఫాసిస్టుసిద్ధాంతముల ననుసరించి పరిష్కరించుటకై గట్టికృషిసలుపవలయుననియు తీర్మానింపబడెను.

ఆఫ్రికాలో ఇటలీపరిపాలనకు లోబడినలిబియారాష్ట్రమున సైనికశాఖ నుపయోగించుటకై ౧౫౦౦ మైళ్లపొడవుగల క్రొత్తరోడ్డు నిర్మింపబడెను. ఈరోడ్డుప్రారంభోత్సవము జరుపుటకై ముసులోనిగారు త్వరలో లిబియాకు వెళ్లెదరు. ముసులోనిగారికి ఫిడిలోలునోసకు ఫాసిస్టుపక్షమునందు కెవరలు ఢిబోనాగారు మాట్లాడిరి.

అమెరికాకు సువర్ణప్రవాహము

వాషింగటను మార్చి ౯:—

౧౯౩౬ సంవత్సరమున అమెరికాకు ౧౧౩౦౦౦ లక్షల డాలర్లవిలువగల బంగారము దిగుమతియైనదనియూ ౧౯౩౫ సంవత్సరమున దిగుమతియైన బంగారుపువిలువ ౧౭౩౯౦ లక్షల డాలర్లనియూ ప్రకటింపబడినది. త్వరలో జేజపానుమండి అమెరికాకు ౪౬౭౫౦౦౦ డాలర్ల విలువగల బంగారము ఎగుమతి చేయబడునని తెలియుచున్నది. గడచిన సంవత్సరము విదేశీయులు ౫౦౦౦ లక్షల డాలర్లు విలువగల అమెరికా సెక్యూరిటీలను కొనిరని ప్రకటింపబడినది.

తుంగభద్ర ప్రాజెక్టు మదరాసు ప్రభుత్వ ప్రవీణుల సలహా

తుంగభద్ర ప్రాజెక్టు కేవలము మెరకపైరులకుమాత్రమే కాక, పల్లపు పైరులకుకూడ ఉపయోగింపబడవలెనని మద్రాసు ప్రభుత్వప్రవీణులు సిఫార్సు చేసినట్లుల తెలియుచున్నది. పల్లపుపైరుల విస్తీర్ణముకంటె మెరకపైరుల విస్తీర్ణము మాత్రమెక్కువగ నేయుండును. ఇట్లు సిఫార్సు చేయబడినందున మద్రాసుప్రభుత్వము ఎక్కువనీటిని తెచ్చుమార్గములను ఆలోచింపవలసియుండును. తుంగభద్ర నీటిపంపకపుసమస్య యిప్పుడు పరిష్కారము కాబోవుచున్నది— కాని మద్రాసుప్రభుత్వముయొక్క వంతునిర్ణయించుటలో పైసిఫార్సు విచారింపబడినదో లేదో సందేహముగనున్నది— అని ఆని ఆంధ్రపత్రికకు కోయంబత్తూరు విలేఖరి తెల్పుచున్నారు.

బెంగాలులో గ్రామప్రజల విద్యాసౌకర్యములు

కలకత్తా: మార్చి ౯:—

వంగరాష్ట్రప్రభుత్వమువారు గ్రామప్రజలకు విద్యావిధానమును గ్రామపునర్నిర్మాణ కార్యక్రమములో కొకభాగముగ ప్రవేశపెట్టదలచిరి. ఈపద్ధతినిబట్టి గ్రామాల వట్టిజిల్లాలకు కల్పింపబడును. వీనికొన్ని గ్రామములను ప్రత్యేకించి ఆయాగ్రామములందు యుక్తవయస్కులకు తగినవిద్యావిధానమునుగూర్చి యితరఉద్యోగస్థులతోను అనధికారప్రముఖులతోను గ్రామస్థులతోను కలిసిచర్చింతురు. గ్రామారోగ్యము గ్రామపరిశుభ్రత పశుపోషణము మొదలగు విషయములను చర్చించుటకుసభ లజరిపి యీపనియందు గ్రామప్రజలయొక్క తోడ్పాటుకోరుదురు.

ఎం.యన్. రాయిగారివివాహము

బొంబాయి; మార్చి ౧౦:—

ఎం.యన్. రాయిగారు మిసు ఎలనుగారను [అమెరికా స్త్రీ] గారిని వేదవివాహమాడిరి. జమ్నదాసు మెహతాగారు కె.ఎఫ్. నారిమను శ్రీమతి మనిబెనమూల్జీం మున్నగుమిత్రులు వచ్చియుండిరి.

చక్కెర పరిశోధనాలయస్థాపన

భారతదేశపు చక్కెరపరిశోధన కేంద్రాలయమును కొన్పురులో మార్చి ౧౧ వ తేదిన సర్ ఫ్రాంకు నాయిస్ గారు తెరచెదరు. ఈ పరిశోధనాలయము మూడుశాఖలతో నెలకొల్పబడినది. ౧ చక్కెర ఫ్యాక్టరీల మేనేజర్ల శిక్షణము. ౨ చక్కెర పరిశోధనము. ౩ పరిశ్రమకుసంబంధించిన అన్నివిధములసమాచారములను తెలుపుట. ఈసంస్థ ఖర్చు సుమారు పదునాలుగులక్షల రూప్యములు. అయిదేండ్ల కాలమునకు అంచనావేయబడెను. వారిక్రింద ఇంపీరియల్ ఇన్ స్టిట్యూటువందు ఈసంస్థ నడుపబడును. భారతదేశములో చక్కెరపరిశ్రమకు కొన్పూరు ముఖ్యకేంద్రస్థలమగుటవలన ఇచ్చట చక్కెరఫ్యాక్టరీలందలి అన్నివివరములను క్రోడీకరించి రిపోర్టుచేయుటకు సాధ్యపడును. ఈసంస్థకు డైరెక్టర్ చక్కెర టెక్నాలజీ ప్రొఫెసరు, ఇంజనీరింగు ప్రొఫెసరు, వలుగురు అసిస్టెంటు ప్రొఫెసర్లు ఉందురు.

ఐర్లండుప్రభుత్వపు ఆయుధనిర్మాణము

ఐర్లండుప్రభుత్వమువారు ఆయుధనిర్మాణమునకొరకై ఇతరయుద్ధపరికరములకును ౧౧లక్షల పౌనులు ఖర్చుచేయుట కంగీకరించిరి.

శ్రీయుత నాగేశ్వరరావుగారు

మద్రాసు మార్చి ౯:—

శ్రీయుత నాగేశ్వరరావు పంతులుగారు తమ ఆరోగ్యము బాగులేని కారణమువలన, అసెంబ్లీ ప్రస్తుతసమావేశము తరువాత శాసనసభ్యత్వమునకు రాజీనామా యిచ్చెదరని తెలియుచున్నది. వీరిస్థానమునకు శ్రీయుత కాశినాథుని పంతులుగారిని కాంగ్రెసు పక్షమున అభ్యర్థిగా నియమించుటకు కాంగ్రెసు ప్రముఖులు తలచుచున్నారు.

లిండుబర్గుదంపతులు భారతీయాచారముగ భుజించుట

కలకత్తా, మార్చి ౯

కల్నలు లిండుబర్గుగారు కలకత్తాలో నిన్న పి. కె. దాసుగారి గృహములో భారతీయులవలె భుజించిరి. పి. కె. దాసుగారు శ్రీ ... రా. జ. ఎస్. కె. దాసు. సి. ... గారి కొమారులు. సర్ ఫ్రాన్సిస్ యంగు హస్బెండుగారును, డాషిలామాయొక్క ప్రధానామాత్యుడునుకూడ విందులో పాల్గొనిరి. అందరును భారతీయాచారము ననుసరించి నేలమీద కూర్చుండి భారతీయాహారములను భుజించిరి.

బొంబాయి, బెంగాలులలో మంత్రులనియామకపు ఆలోచనలు

ఈమార్చినెల ౨౭ తేదిలోపున ఏ.కె. ఫజ్లుల్ హక్ గారు బెంగాలు గవర్నరును సందర్శించి తాను మంత్రివర్గము నేర్పాటుచేయగలనని తెలిపిరి. ముస్లిములనాయకుడగు ... గారును సర్ జాన్ ... గారునుకూడ ... సంకల్పించిరి.

బొంబాయిరాష్ట్రములో కాంగ్రెసు పక్షము డెమొక్రాటిక్ స్వరాజ్యపక్షము ... పక్షముల నాయకులందరును [ఇటీవల అసెంబ్లీలో గెలిచిన పక్షముల నాయకులుమాత్రమే] ఇప్పుడు బొంబాయి ప్రభుత్వ కార్యనిర్వాహక సభ్యుడగు సర్ డి.బి. కూపర్ గారితో సమావేశమై అందరునుకలిసి పనిచేయుటను గూర్చి ఆలోచించిరి. ఈ సమావేశములో ... షెడ్యూల్డు క్లాసుల పక్షమున ఎన్నుకొనబడిన డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ గారును, బొంబాయిముస్లిం యజమానుల సంఘప్రతినిధియగు యస్.డి. ... గారును ఉండిరి.

మంత్రిపదవీస్వీకారణ సమస్య

ఇతర రాష్ట్ర కాంగ్రెసు సంఘముల అభిప్రాయములు

[illegible]

...యురాష్ట్ర కాంగ్రెసు కమిటీవారు ౧౫ మంది సభ్యులతో సమావేశమై మంత్రిపదవీస్వీకారమును ఆమోదించు తీర్మానము గావించిరి. ఈ తీర్మానమునకు ౧౨ మంది అనుకూలముగను, ౫గురు ప్రతికూలముగను అభిప్రాయమిచ్చిరి. ఇట్లు ఆమోదించుచున్నను కొన్నిషరతులు పెట్టబడినవి. మంత్రివర్గముపై కాంగ్రెసు కార్యకారిణీసంఘమువారి అధికారము పెలకువతో నుండవలెననునది ఒకషరతు. ఇతరపక్షములను కలుపుకొనరాదనునది రెండవషరతు, మరియు ఈమంత్రిపదవులపైనా ప్రస్తుతము ఒక సంవత్సరకాలమునకు మాత్రమే ఆమోదించవలెననునది మూడవషరతు. మంత్రిపదవులను స్వీకరింపరాదను సోషలిస్టుల తీర్మానమునకు ౫ మంది అనుకూలముగను ౧౦ మంది ప్రతికూలముగను ఉండుటచే ఆ తీర్మానము వీగిపోయెను. సయ్యద్ అబ్దుల్లాబ్రెల్వీగారు ఉపన్యసించుచు, కాంగ్రెసుకు మంత్రిపదవులను స్వీకరించుఅవకాశము లభించినందున ఆ అవకాశము అల్పసంఖ్యాకులను కాంగ్రెసుపక్షమున కాకర్షించుట కుపకరించగలదని నేను అనుకొనుచున్నాను. అప్పుడుకొందరు అల్పసంఖ్యాకులు కాంగ్రెసుతోచేర నిశ్చయించుకొన్నారనుచు, "దీనికికారణము కాంగ్రెసు అవలంబించుచున్న మార్గమునందు వారికి మంచివిశ్వాస మేర్పడుట కాదు, కాకపోవచ్చును మరియుఇప్పుడుకాంగ్రెసువారు బలవంతులగుటచే వారితోచేరవలెనని తలచుట కారణముగ నుండవచ్చును కాని కాంగ్రెసువారు ఈఅవకాశమును లాభమునకై ఉపయోగించు కొనగలరు." అని చెప్పిరి.

కర్ణాటకనాడు అభిప్రాయము

మంత్రిపదవులను స్వీకరించువిషయముగూర్చి అభిప్రాయములనుతెలుపుచూ ప్రశ్నావళిని మిగిలినవారు కాంగ్రెసు కమిటీవారు రాష్ట్రములోని ౫౭ కాంగ్రెసు కమిటీలకంపిరి. ౪౧ కమిటీలు ఇప్పటికే తమ ప్రత్యుత్తరములు పంపెను. అందులో ౩౫ కమిటీలు కాంగ్రెసు మంత్రిపదవులను స్వీకరించవలెనని అభిప్రాయమును తెలియున్నవి.

గుజరాతు రాష్ట్రము

అభిప్రాయము

అహమదాబాదులో మార్చి ౭ వ తేదీ నాడు నేడు గుజరాతురాష్ట్రీయ కాంగ్రెసు సంఘసభలో పదవులస్వీకరణ తీర్మానము అధికసంఖ్యాకులచే వామోదింపబడెను. సమ్మవాదులందరును ప్రతికూలముగా వోటుచేసిరి.

స్నానము

జిల్లాసంఘముల అభిప్రాయములు

కోస్వెడ్డిగారు తీర్మానమును సభవారియెదుట నుంచుచు, ఈవిషయమునుగురించి, ఇంతవరకును జిల్లాలయందలి కాంగ్రెసుసంఘములు తెలిపిన అభిప్రాయములను సభవారికి తెలియపరచిరి. అకోని, వశ్చిమగోదావరి, తూర్పుకృష్ణా, నెల్లూరు, ఉత్తరవిశాఖపట్నం, అనంతపురం, కడప, కర్నూలు తూ. గోదావరి బెజవాడ, ఉత్తర. మొదలగు ౧౪ సంఘములు మంత్రిపదవీస్వీకారమునకు అనుకూలముగ తీర్మానించెను. ప. గోదావరి, ఏలూరు, విశాఖపట్నం జిల్లా బందరు, గుంటూరు, చిత్తూరు మొదలగు ౮ సంఘములు ప్రతికూలముగ నభిప్రాయము తెలిపెనని.

ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సంఘ సమావేశము

అపజయములవిచారణ కేర్పాటు

మద్రాసు: మార్చి ౯:-

నేడుమధ్యాహ్నం పైలాపురములో శ్రీబాగ్ వందు ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సంఘసమావేశము జరిగినది. సభకు ౯౦ మందిసభ్యులు వచ్చియుండిరి ప్రకాశం గారు కూడ ఉన్నారు. సభలకును ఎన్నుకొనబడినసభ్యులు చాలమంది సభలోనుండిరి.

"యీఎన్నికలవలన కలతేశ్యములు యే మాత్రము నిలువలేదని స్పష్టమగును. ఇతరపక్షములవారు అట్టివిశేషముతో పనిచేయ మొదలు పెట్టినను వానితోనే గెలువవచ్చునని సంకల్పించినను కూడ అవాలగోపాల మేవిధముగ కాంగ్రెసు మహామంత్రము నాజపించి కాంగ్రెసువిజయమునకు తోడ్పడినదియు జెప్పిరి.

శాసనసభల ఎన్నికలయందు కాంగ్రెసు అభ్యర్థులు ఓడిపోయిన సందర్భములగూర్చి విచారణచేయుటకై కొందరు నియోగింపబడిరి.

మదరాసుశాసనసభ కాంగ్రెసు పార్టీనాయకునిఎన్నిక

మదరాసు: మార్చి ౧౦:—

మదరాసునందు నేడుమధ్యాహ్నము చెన్నరాష్ట్ర శాసనసభలు రెండింటికి ఎన్నుకొనబడిన కాంగ్రెసుసభ్యుల సమావేశముజరిగెను. శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు సమావేశాధ్యక్షులుగనుండిరి. ప్రకాశంగారు ప్రతిపాదింపగ సి. రాజగోపాలాచారిగారు పార్టీనాయకులుగా ఎన్నుకొనబడిరి.

టి. ప్రకాశంపంతులుగారు, ఎ. వీరదత్తంగారు, రామస్వామినాయుడుగారు పార్టీడిప్యూటీలీడర్లుగా ఎన్నుకొనబడిరి.

కె. వెంకటప్పయ్యపంతులు, డాక్టరు యం. రామారావు, యస్. రామనాథముగార్లు కార్యదర్శులుగను,

ఎ. కాళేశ్వరరావుగారు చీఫువిప్పుగాను, ఈ దిగువవారు విప్పులుగను ఎన్నుకొనబడిరి:—

శానిమోటిగారు కె. కోటిరెడ్డిగారు, బె. గోపాలరెడ్డిగారు, అ. లక్ష్మీనమ్మగారు, టి.విశ్వనాథంగారు, ఎన్.ఎస్. వరదాచారిగారు, కరంటుగారు, భక్తవత్సలంగారు, వి.పి. సుబ్బయ్యగారు, రాఘవమీనన్‌గారు, ఆర్.ఎస్. వెంకటరామయ్యగారు. నాడిముత్తుపిళ్లెగారు కోశాధికారిగా ఎన్నుకొనబడిరి.

శాసనసభనుండి ఎన్నుకొనబడిన సభ్యులకు [illegible] ... మార్గమునుచదివి వినిపించిరి. తమిళరాష్ట్రప్రతినిధులచే కృతంగారు చదివిరి. పిమ్మట [illegible] వామోదించుతీర్మానము నామోదించబడెను.

బొంబాయిశాసనసభ కాంగ్రెసుపార్టీనాయకుడు

బొంబాయి, మార్చి ౧౧:—

బొంబాయి శాసనసభ కాంగ్రెసుపార్టీకి సర్దారు వల్లభాయిపటేలు గారిని నాయకునిగా నెన్నుకొందురని తెలిసినది. పటేలుగారు శాసనసంఘసభ్యులు కారు గాన వెలుపలనుండియే పార్టీని నడిపించెదరు. పదవులస్వీకరణ తీర్మానము ఢిల్లీలో వామోదింపబడినచో పటేలుగారే ప్రధానమంత్రిని నాయిరేటుచేసెదరు. ఈనెల ౧౭ వ తేదీని బొంబాయిలో అసెంబ్లీకాంగ్రెసు పార్టీసభజరగును. దానిలో వారికి కాంగ్రెసు నాయకుని ఎన్నుకొందురు. అటుపిమ్మట మంత్రివర్గము నేర్పరుపవలెనని బొంబాయిగవర్నరు కాంగ్రెసునాయకుని కోరును.

కాంగ్రెసు ముసల్మానులేల ఓడవలెను?

సంయుక్తరాష్ట్ర కాంగ్రెసుకమిటీ విచారణ

మార్చి ౩వ తేదినాడు రాత్రి అలహాబాదులో ఇటీవల సంయుక్తరాష్ట్ర శాసనసభలో ప్రధానశాఖయందు అసెంబ్లీకి కాంగ్రెసుపక్షమున ఎన్నుకొనబడినవారందరును మహోత్సాహముతో సమావేశమై ప్రశంసలకు పాత్రులై యుండిరి ఆచార్యనరేంద్రదేవుగారు అధ్యక్షత వహించియుండిరి. ఉత్సాహము మిక్కిలి ఎక్కువగుండగా పండితజవహర్లాలుగారి ఉపన్యాసము దానిక్రిందేకు చేసెను. వారుఇటీవల వార్ధాలో కాంగ్రెసు కార్యకారిణీ సంఘమువారు కాంగ్రెసు పక్షమున ఎన్నుకొనబడినవారలు శాసనసభలలో చేయవలసిన పనులనుగూర్చి గావించినతీర్మానముయొక్క అంతరార్థముల్ని తెలియజేసిరి "మనము ఎన్నికలకొరకే ముఖ్యతరముగా సమస్యలున్నవనియు ఎన్నికలయందు మనము దేశములోగల శక్తిమార్పు కలిగించుట తమకు శక్యమనియు, ఇపుడుకాంగ్రెసునకు వచ్చిన జయములవల్ల దేశములో కాంగ్రెసుయెడ జనించినఉత్సాహమును వృద్ధి ప్రచారము పొందవలెననియు చెప్పెను. ఇపుడు కాంగ్రెసు అభ్యర్థులకు కొందరికిలిగిన అపజయములకు కారణములను విచారించవలెనని యొప్పుదనిరి. మరల ఎన్నికలప్పుడు పట్టణములలోనుండ గలట్టున్నను పల్లెలలోమాత్రము నమ్మకముగ కాంగ్రెసుకు ఒక్క—స్థానమైనను వచ్చునట్లు కాపాడవలెనని చెప్పిరి. కాంగ్రెసుకు ముసల్మానులు ఎక్కు—వలనపడరమనిచెప్పిరి. కాంగ్రెసుపక్షమువారలు మంత్రిపదవులను స్వీకరించవచ్చునా, కూడదా అనువిషయమైచెప్పుచు, మంత్రిపదవులు చేకొన్న—ంతనే దేశమునకు మేలుచేయవీలగునని అర్థముకాదు. ఈ నూతన రాజ్యాంగము కాంగ్రెసువారిని పట్టుకొనుట కైపెట్టినబోనుఅనియు, శాసనసభలలో కాంగ్రెసువారివిజయము, బయట జనసామాన్యముతో వారిసంబంధ పటుత్వమునుబట్టి యుండునని.

కాంగ్రెసు కార్యకారిణీ సంఘసభ

అహమదాబాదు: మార్చి ౯:-

ఈనెల ౧౫ వ తేదీ సోమవారంనాడు ఉదయము ౯ గంటలకు ఢిల్లీలో అసెంబ్లీకాంగ్రెసుసభ్యుల కార్యాలయమునందు కాంగ్రెసు కార్యకారిణీసభ జరుగును. పివిధరాష్ట్రీయ కాంగ్రెసు సంఘములవారు పదవుల స్వీకారము గూర్చి తమఅభిప్రాయములను కాంగ్రెసు కార్యకారిణీసంఘమువారికి పంపిరిగాన కార్యసంఘమువారు దీనినిగూర్చిపూర్వరాలోచించి తమఅభిప్రాయమును, ప్రాతిపదికముగ కాంగ్రెసు స్థాయిసంఘమువారికి పంపెదరు. కార్య

సంఘముసభ జరిగినపిమ్మట భారతకాంగ్రెసు సంఘసభజరుగును.

భారత కాంగ్రెసు కార్యసంఘము ఆదాయ వ్యయము

౧౯౩౬ జనవరి ౧వ తేదీ మొదలు ౧౯౩౬ సెప్టెంబరు ౩౦–వ తేదీవరకు 10½ నెలలలోను భారతకాంగ్రెసు కార్యసంఘము లెక్కలు తేలెను ఆదాయము ౧౯౭౨౨ రూపాయలు, వ్యయము ౨౨౯౭౦ విదేశాలోఖకు ౨౯౨౩ రూపాయలు ఖర్చుచేయబడెను. నేషనలు కన్వెన్షను ౪౧౦ రూపాయలు ఖర్చు చేయబడెను.

బర్మామంత్రివర్గ దురవస్థ

బర్మాలో రెండుమూడు వారములనుండి మంత్రివర్గమువెంట మంత్రివర్గముమారుట ప్రారంభమైనది. దీనికికారణము ఇతరపక్షములన్నియు కలిసినను వాటిసంయుక్త బలమునుమించి నబలము ఏపక్షమునకు లేనందుచే ఇట్టియవస్థకలుగుచున్నది. మంత్రివర్గము నేర్పరచుటకు రెండుమూడుపక్షములు కలియవలసివచ్చుచున్నది. అట్టిసంయుక్తమువారు మార్చి౬వ తేదిరాత్రియంతయు ఆలోచించి ఆలోచించి కొన్నిపేర్లను మంత్రిపదవులకు సూచించిరి. అవిగవర్నరుచే ఆమోదింపబడిన దోలేదో ఇంతలోనే మార్చి ౧౦వ తేదినాడు బర్మాశాసనసభయందు "హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్సు"లో ఒకసభ్యుడు క్రొత్తగా ప్రకటించబడిన మంత్రివర్గమునందు సభవారికి విశ్వాసములేదనును తీర్మానము [illegible] మంత్రివర్గమువారు అధికారము చేపట్టి పనిచేయుటయు ప్రారంభించలేదుగాని మంత్రివర్గములను స్వతంత్రముచెల్లగనుక అతీర్మానము సరిగాలేదనిప్రెసిడెంటు, [illegible] ౧౧ వ తేదీనుండి బర్మామంత్రుల పోర్టుఫోలియోలకు నెలకు ౨,౫౦౦ లుచున జీతమిచ్చుటకు బర్మాగవర్నరుగారు నిర్ణయించి గెజెటులో ప్రకటించిరి.

కాంగ్రెసువారు పదవులనుస్వీకరింపవలెను అనిచాగపూర్ ... మహారాష్ట్ర రాష్ట్రకాంగ్రెసు సంఘమువారు నిర్ణయించిరి. నాగపూరునందలి సభలో ౧౮ మంది అనుకూలముగాను ౧౨ మంది ప్రతికూలముగాను వోటు చేసిరి. మహాకోసలసంఘసభలో అనుకూలురు ౨౪ మంది, ప్రతికూలురు ౧౨ మంది.

ఉత్తరరాష్ట్ర కాంగ్రెసుసభలో పదవులస్వీకరణతీర్మానము యేకగ్రీవముగా నామోదింపబడెను. ఢిల్లీరాష్ట్రములో మీరటు,ముజఫర్‌నగరుమండల కాంగ్రెసుసంఘములవారు అనుకూలముగాను ఢిల్లీమండలసంఘమువారు ప్రతికూలముగాను తీర్మానించిరి.

పంజాబుమంత్రివర్గములో

అల్పసంఖ్యాకపక్షీయులకు న్యాయము

లాహోరు: మార్చి ౯:-

సర్ సికిందర్ హయత్ ఖాన్‌గారిట్లు తెల్పినారు:-

యూనియనిస్టుపార్టీలో ముస్లిము లనస్ఖ్యమిక్కిలి హెచ్చుగానున్నను యునిటరుపర్యాలాన మునియనిస్టుపార్టీయేయని నేను నిస్సంకోచముగా చెప్పగలను. మంత్రులనెన్నిక కారణముగా కాపాడుటకు భంగముకలగనిపద్ధతిని అల్పసంఖ్యాకపక్షములకుకూడ నేను న్యాయముచకలిగించితిని. ఈరాష్ట్రమునందలి ప్రజలలో సిక్కులును, హిందువులునుకలసి ౫౦శాతం మంది మాత్రమేయున్నను మంత్రులలో సగముమంది యీరెండు తెగలలోనుండియే నేను నియమించితిని— వీరిలో సర్ సుందరసింగు మజీతియా, మనోహరలాలుగారలు యూనియనిస్టుపార్టీ ప్రమాణపత్రములమైన సంతకములుచేయకపోయినను పిలిపించినిగూడ నేనుమంత్రులను గానియమించితిని— నేనునియమించినవారు ప్రజలవిశ్వాసము నధికముగా బడసినవారేగాని పేరుపోసినలు తెచ్చినవారుకాద—

మొదటిపేజీ తరువాయి

మర్త్యలోకమునవున్న గాంధర్వ, కిన్నెర అప్సరసలు, తమ నృత్యగానములచే సర్వ జనులున్న మానవకోటికి పురుషార్థ కామ సాఖ్యముల నివేదింతురు.

శివునియొక్క నృత్యము, సర్వవందున్న సంక్షోభముల సమన్వయించి, చెడుగును బోగొట్టి లోకకళ్యాణముకొరకు సంపూర్ణముగు శాంతిని నెలకొల్పును.

కాళికాదేవి మహాభూములనృత్యము చేసి సవభక్తులను ప్రాపంచికసుఖములనుండి విడదీయును.

వేణువాదివ్యవాయిని శ్రీకృష్ణుడు భక్తులమనముల జూరగొని కొలువుదర్శనము చేసి గోపికలతో నాట్యముజేయును.

ఇట్టివిషయములు ప్రజాసామాన్యము మరికుండ నవేకములైన యుత్సవములక్రిందసంప్రదాయము చేయుచు, గుహాలయందునను, దేవాలయకట్టడములయందునను, చెక్కబడి సంస్కారము చేయబడినవి.

అందువలన నృత్యము, సంగీతము అనిత్యమగు సాంసారిక జీవితమునుండివిడదీసి మానవుని గొప్పదగుస్వాతంత్రమును, సుఖమును నిచ్చును.

ఇంతవరకు నిరాదరణమైన నాట్యము ప్రచారములోలేనందుకలనను కొంచెమో గొప్పదో నాట్యము వారసనితులం దిమిడియుండుట వలనను, నిరత్వముగాని యుదాసీనత్వము పాటింపబడి వివేకుల దృక్పథమునుండి విడిపోయినది. అందువలన నృత్యముయొక్క సొగసు, సాంకేతికముల భావమును ప్రేక్షకుల కిసుమంతయు బోధపడక పోవచేసి నటకులకెంతయు విరాసక్తి కలుగుట సంభవించుచున్నది. ఇకెంతయో నశించుజనము, అందువలన నభినయమందలి కొన్ని విషయముల వగాహనజేసికొను భావ్యత ప్రేక్షకులయందుగూడ నున్నది.

వివిధప్రాంతముల నృత్యవిశేషములు

మలబారులందలి నృత్యసాంప్రదాయమును కథాకళియందురు. ఇందుముద్రలు విస్తారము చూపబడును. ముద్రలనిరూపణమే కాక తాళలక్షణము నిండిమిండియున్నవి. మానవునియందలి ఇంద్రియవిజృంభణమే కాక బాహ్యేంద్రియముల భావముగూడ నీనృత్యమున జూపబడును. పురుషులే స్త్రీపాత్రాభినయమునగూడ రంగమున ప్రవేశించుదురు. ఘంటారవము ప్రత్యేకాంకములను, సాంకేతికములను విశదీకరించును.

ఉత్తర హిందూస్థానమున కథకళిందావృత్యపద్ధతులు బాడుకలోనున్నవి. ఇవిదుప్రణయభారములు నెంతు. నటతాండవమందలి పాదన్యేయములగు చిటపటలు, ఘీంకారములుఇందు తక్కువ. ఇదిమానవవిలాసమును కాంతినొందించేవృత్యము.

విలాసము, భావము తక్కువగానుండి కేవలము వినోదార్థముచూపు నృత్యము దేశమెల్లెడలనున్నది. ఇందు కొలికదశ, దానినంటియుండు గజ్జెలతోడ మృదంగమునవనుసరించు ధాంధిధికిటతోంగముసు నవ్వుతికప్ప రక్తిని కట్టించుటకు మేమియులేదు.

ఆంధ్రదేశమున కూచిపూడి సాంప్రదాయము కూడ వాడిపోయినపూవువలె నున్నది. ఇందు నృత్యము నాట్యముతో మేళవించినది. దీనికిప్రజాదరణ తక్కువైపోవుటవలన ముందుకువచ్చు సూచనలు గాన్పించుటలేదు.

ఆంధ్రుల నిత్యజీవనంలోకళ వెల్లివిరిసేదనిఅని అంధ్రేతరులు పెద్దసభలలో చెప్పగా నేను ప్రత్యక్షంగావిని మురిసిపోయాను. నాసోదరసోదరీమణులు తమవిజ్ఞత్వవధిని కొంచెము దీనిపునరుద్ధరణకై వినియోగించిన పైపలుకులు యదార్థమగుటకు సందేహములేదు.

ఇంతియేకాక కర్ణాటకప్రాంతరి యక్షగానములు, ఘూర్జరమందలి గార్బానృత్యములు వాడుకలోనున్నవి. ప్రకృతికొలపరిస్థితులకు వీలగానుండుటచే శ్రీరవీంద్రుని, నృత్య సాంప్రదాయమొకటి దేశమునందేర్పడినది. ఇదియొక్కరగా శాస్త్రసమ్మతము గాకపోయినను ప్రాశస్త్యముగలదనుకొనుమని చెప్పవచ్చును. ఇందువలన సొగసిసుమంతయు తగ్గలేదు. పైచెప్పుపూర్వ సౌరభ్యమునకు కొంతవ్యత్యాసముకలిగినది.

అభినయమందలి భేదములు

నృత్యము, నాట్యము నృత్తమనుమూడు తెగలుగా అభినయము విభజింపబడినది.

భావము రసోన్మత్తమై, మనోభావములను, ముద్రరూపమునను. ప్రత్యేకావయవమున మాలముననూ జూపువానిని నృత్యమనెదరు. ఇది యే నాట్యము తాండవమని ద్వివిధముగా నిరూపణము చేయబడినది లాస్యమందు విలాసివి. భమములు, ప్రణయము వెల్లివిరియు తాండవము, భయానకము, పోటమి. పురుష ప్రకృతి నుత్పాదింపచేయును. ఈరెంటియందును కనురెప్పమొదలు కాలి బొటనవ్రేలుదాక నవయవములు సందర్భనుసారముగా కదల్పబడును.

పూర్వగాథల నాటకములాడుచు, సందర్భానుకూలముగ శివపురు నాట్యమందురు.

కేవలము విలాసార్థము, ఉత్తేజముకొర కరములేని మనోభావముల వెలిపరచు నభినయము నృత్యమనబడును.

హస్తాభినయము

దేవతాశక్త్యములు, మానవజాతియొక్క విలాసవిక్రమములవిగాక, ప్రసరింపజేయు, గొన్ని సంజ్ఞలపరిణామములచే, నాట్యశాస్త్రమున ముద్రలనబడుచున్నవి. తాంత్రికసాధవలందు నైవేద్యరూపమున గొన్నిహస్తాభినయముల జేయుదురు. అవియే ముద్రలనికూడ వ్యవహారింపబడుచున్నవి.

వచన మెంతమాత్రమునులేక వివిధభావములు, హస్తాభినయముతోడుగా, రాగ గీతికలనుసరింప, సౌందర్యాతిశయముప్పుటల జయాజయములు, అతిశోకము, ఆనందాతిరేకము, నిర్వృతి, విభ్రమములు మొదలగునవి ప్రదర్శించునపుడు ప్రేక్షకుల మంజానందమగ్నులగుదురు.

ముద్రల నుదాహరణగా ప్రచురణలోనున్నవి గొన్నిమాత్రము నిందుజూపబడినవి. వీటిని అభినయమందు సందర్భానుసారముగా జూపిన శేశ్వేతభావముల నిచ్చును.

పతాక ముద్ర

నృత్యారంభము, రాత్రి, కోయుట, సముద్రతరంగమనసమన్వయము, ఆశీర్వచనము, కత్తిపట్టుట, ఒక మనిషిని సంబోధించుట, ఒకానొకపని చేయగూడదు, దాటియాడు, నిశ్శబ్దము మొదలగునవి.

త్రిపతాక

కిరీటము, వృక్షము, దీపము, స్త్రీ బుధుల సంయోగము, అంబు, పావురము మొదలగునవి.

అర్ధచంద్ర

కొంకులు పట్టుకొనుట, ధ్యానము, ప్రార్థన, బల్లెము, విగ్రహము

కీలక

ప్రేమ, మాట.

మయూర

నెమలిమెడ, ఫాలభాగమునబొట్టు, చెదరినజుట్టు ముడివేసికొనుట, కలికము పెట్టుట, శాస్త్రచర్చ.

మత్స్య

చేప, విష్ణువుయొక్క అవతారమును నిరూపించును.

శిఖర

కోప, విల్లు, స్తంభము, ప్రశ్నించుట, శివలింగము, జ్ఞాపకము, కౌగిలింపు.

అంజలి

దీనిని వక్షమందున, ముఖము మీదను శిరస్సునందునను ఉపయోగించిన, దేవునకు, బ్రాహ్మణునకు, గురువునకు నమస్కారము తెలుపును.

భ్రమర

తుమ్మెద, చిలుక, రెక్క, కొంగ మొదలుగాగల పక్షుల సూచించును.

పద్మకోశ

కలువమొగ్గ, స్త్రీయొక్కస్తనము భోజనము చేయుట, వంటపాత్ర, మామిడిపండు పుష్పముల జల్లుట, కోడిగ్రుడ్డు.

సింహముఖ

సింహముయొక్కముఖము, పంచేల, ఔషధము చేయుట మొదలగునవి.

హంసాస్య

ఆశీర్వచనము, దీపముత్తిపైకి దీయుట మల్లెపువ్వు, సూదిలోనికి దారముగుచ్చుట, చిత్రలేఖనము.

పుష్పపుట

హారతి, నీరు గ్రహించుట పండ్లు, సంధ్య వార్చుట మొదలగునవి.

గరుడ

గరుడపక్షి, శ్రీమహావిష్ణువు గరుడ వాహనము.

శివలింగ

శివునియొక్క లింగాకృతిని చూపును.

[illegible]

లక్ష్మి, ఒక వస్తువును పైకెత్తియుంటను మొదలగునవి.

శంఖము

శంఖమును పూరించుటను తెలియచేయును.

కర్కటక

వరము ఉద్రిక్తపుటలేక మెలివేయుట ఉదరమును జూపుట

పాశ

విరోధమును తెలుపును. తాడు, ఉచ్చు, గొలుసు మొదలగునవి.

తామ్రచూడ

పుంజము, కొంగ, కాకి, ఒంటె, దూడ, కలము ఇత్యాదులు సూచించును.

ముగింపు

ఇదియేకాక, అర్ధపతాక, ముకుళము, ముష్టి, కపిత్థ, కటకాముఖసూచి, చంద్రకళ, మృగశీర్ష, కర్తరీముఖ, అలపద్మ, చతుర, హంసపక్ష, సందంశ, ముకుళ, త్రిశూల, వ్యాఘ్ర, అర్ధసూచి, కటాక్ష, పల్లి, కపోత, స్వస్తిక, డోల, ఉత్సంగ, కటకవర్ధన, శకట, భేరుండ, వరాహ, కూర్మ నాగబంధ, పశుప్రద్యోత, నితంబ, మొదలుగాగలముద్రలు వ్యాప్తములోనున్నవి. వీటిని గురించి వేరొకవ్యాసమున వ్యక్తీకరింపగలను.

The best medium for ... Golkonda Patrika

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the leading Telugu Newspaper of H.E.H. The Nizam's Dominions.

వర్తకులకు — నిజాంరాష్ట్రము ... జిల్లాలలోని ఆంధ్రులలో మీ వస్తువుల కీర్తికి సాధనము గోలకొండపత్రికలో ప్రకటనము

Vol. 11. | Monday 15—3—1937 | No. 84

గ్రంథ, మతగ్రంథములలోను, తన్ను పాటెలిని కొన్నవిధము, తదనుతానే విధేయతగ నుండు మనియు, చెప్పబడియున్నది. ఆకారణముచే నే నవభూ మానవుడను, ప్రతిజాతికి ముఖ్యమైయున్న ది నిస్వార్థసమితము, దన్నసుపరిమ చారింప ని. నను జాతి రాత్రులకు సత్యసంధులుగనుండు ము,నను. ఈశిద్ధాంతముగ యాత్రకెంతవిధము గ చెప్పవచ్చును. ఎప్పుడు సేవయే ముఖ్యోద్దేశ ముగనుండునో, యప్పుడు జీవితకాలమంతయు సారవంతముగను, తేజోమయముగనుండును. ఆత్మాన్నదని చెప్పుటకు సంతోషమే మూలకారణము. నిజమైనమతమే యీసంస్థ సాచరణ యుండుము. ఈశిద్ధాంత మెల్లజాతుల పైనను, ప్రభుమాసవ్వ నిపైనను, దయాశ్రయించువారలకును, నన పైనాధారపడి యుండువారికిని, దన కుటుంబము నకును, ధనమాతృదేశ సహోదరుల పైనను, తనస్వార్థము నకై దగుపేర్పాటులకే యున్నని నిర్బంధించుచున్నది, సాధుజీవనమును, సర్వోపకారమేగలయాత్మశుద్ధమైననని పూజింపబడుచున్నది. దురాశ అన్ని మతము యుండునా స్వర్గమును జూపజాలదుటయే గాక. దూషింపబడుచున్నది. అట్లుదూషింపబడుట కుకారణ మేమన. దురాశ ఎడిసేవనైనను జేయునీయదు. పావనమై, సుఖపూరితమైన జన్మ త్వాత్కరముగ ధనధాన్యాదుల భోగుశేవికాని వగ్గను. అట్లుభోగు జేయుటకు సుఖ్యరీతియే దని. సంపూర్ణముగ రక్షణగల భీమాకంపెనీవ భీమా చేయుటయై యున్నది.

ఆశానిధి

భీమాలవాలమున పెట్టుబడంతయు గౌరవాస్పదమైన ఆశానిధి గాని వేరొకటిగాదేరదు. వ్యాపారప్రపంచమున చక్కగపని చేయగలిన, మంచి బలాఢ్యుగల భీమాసంఘములతో సులభముగపని చేయలేదు. భీమాచేయుటచే మాకు కొన్నిముఖ్యములు నెరవేరుచున్నవి. అదియేమనగా స్వరక్షణ, స్వదేశరక్షణఅనగా స్వదేశసులకు ఆదరించుట, తనపై నాధారపడి యుండువారికిని, తనకుటుంబమునకు రక్షణకేర్పరచినవిధులగ, కుటుంబరక్షణ యాత్మగ ... పరోపకారము, స్వదేశస్థులకు సోదరుల సేవయు నిరాటంకముగ జరుగును.

ప్రస్తుతమిది మిమ్ముతొందరపెట్టుచుండినను, ద నుయొంచి తమ్ము ముందుకు జరుగనిరదు. నిలుకడపైన అన్నియు రూపకగును. పూజనీయమగల్గిన ...చేర్చినవారు ౧౦౦౦ మంది యుకతి వాటి పెనిలో యున్నారనుకొనుడు. వీరిందరు ... భీమానుచేసిన తొలకష్టము ... యుండి నిర్ణీతకాలములోగనో, నిర్ణీతకాలమునకో, తమసిద్ధులపై ... యున్నారు. వీరిపేరులం ... [illegible]

ఇన్ష్యూరెన్స్—ఒక మతసంస్థ

వ్యాసకర్త:

టి. ఆర్. వి. శర్మగారు

[ఏజన్సీల ఇన్స్పెక్టర్ గార్డియన్ ఆఫ్ ఇండియా ఇన్షూరెన్సు కంపెనీలిమిటెడ్, హైదరాబాదు-దక్కన్]

ఎట్లు! ఏవిధముగా భీమాదారునకు భీమా మొత్తమంతయు యివ్వబడుచున్నది!

వసూలు కొబడిన చందాలలాభములనుండి, ఆకాలమరణగ్రస్తుడయి నానికుటుంబమునకు భీమా మొత్తమంతయు యివ్వబడుచున్నది. భీమాదారులెవరును, తమసొంత పైకమును యివ్వకుండుటమునిరోధిక ముఖ్యాంశము. ఎవరో యొకరు కష్టపడుచు ఆక్రమటుంబమునకు సహాయముచేయకుండ. ఎవరికిని కష్టములేకుండ ప్రజాసేవ యనుచు దీనకుటుంబరక్షణయే భీమాసంఘము ఉముఖ్యోద్దేశము.

బాధపడువారొకరు

పవిత్రమైన ఆశానిధి ననదగు భీమాచేయుటకాలికి పనిచానిని విలువ్తగొనలేకపోయినవారు అవ్విధముగ భీమాచేయుటకలనగల్గు, స్వతంత్రమయముకు మాత్ర అను లోగట్టుకొనుటయేగాక, తనపై నాధారపడియుండువారలనూ దనకుటుంబమును బజారులవిడుగు విచ్ఛారుద్రులచె జేయును.

ఇట్టిపవిత్రమయములకు నిమలగుటచే, హిందూదేశపు గవర్నమెంటువారును, తదితరగవర్నమెంటువారును, ఆయావిధులకలచ్చి సంవత్సరంబాలవలవి యాదాయముకొరకు దిదాయుపుపన్ను నుండి రక్షించుచున్నారు. ఇట్లుండినను ము.ఘ.మ. నైజాంప్రభువుగారు మాత్రము దయదక్షిణకుళ్లలోనైన, ప్రజలక్షేమంతను దనాదాయమున యుట్టివిధులచేర్చి, సెంచికొనుటకనుకూలముగ నుండగలందుకు ఆదాయపుపన్ను విధించుట మానిరేకి.

అంకెలపైని చదువు

అంకెలపైన ఆయువులపాది మీసుంబాపని శ్రద్ధైన కార్యమునిర్వర్తించుట సహాయపడును;

దేశము	జన సంఖ్య	చలామణిలోనున్న భీమాలు	ప్రతిలేవిదముపై అనవేజపైన చ్చ భీమా
యునైటెడ్ స్టేట్సు	౧౨ కోట్లు	రూ. ౩౨,౦౦౦ కోట్లు	రూ. ౨,౬౦౦/-
ఇండియా	౪౦ కోట్లు	౧౨౫ కోట్లు	రూ. ౫/-కన్న తక్కువ

[illegible] అతిథి

[illegible]

యు, ౪౦ కోట్ల ప్రజానీకముగల హిందూదేశమున, రూ.౧౭౫/- కోట్లకు సమీపించు భీమా జరుగియుండుటయు, భీమాకంపెనీ యేజెంటు విక, వ్యాకరణముతేని యుతిధివలె జూడబడుటయు, ఎంతకష్టపడినను ధనవ్యయముతేని పాట్లుబడినను, భీమాకంపెనీలవారిని, వారియేజెంట్లను దూషించుటజూడ చాలవింతగనున్నది. ఈయంతమాత్రపు భీమాలమొత్తమైనను కవలదుట తెలుసుకేవి భీమాకంపెనీల ఏజెంట్లకివ్వ బలవ చేయనిచెప్పిన అతిశయోక్తి గాదు.

నిజమైన ప్రజాసేవ

మనదేశమునను, దేశములయందును బీదరకము లేకుండ చేయుటవ నిర్వాహమగు భీమాచేయుటకుగాను నిర్బంధపరచుటతో లేకజ ను అనవములు ప్రిప్పుటతోగాని జరుగదు. ఇట్లు భీమాలు చేయించుటవ, ప్రజా సమూహాయముఖఖ, నిరియోతమగు ద్రైర్యమును, ధనబలమును గలుగు. ఇవిగలుగుటవ ప్రజలు, దుఃఖములేక,ఆసమాధానములేక, కృషి కొదులయందు, వ్యాపారాదులజేయుటయందు నిపుణులగుదురు. తిరిగ సమకటి సంతోషదినములను ఆధ్యాస మూలమున నిలుపబెట్టవగును. అదియేనిజమగు మతోద్ధారణ.

౧౦౦కి నాంమంది పెలకు ౫/-నుంచి రూ. ౧౫/-వరకు,అనవసరమైనకర్చుల పెట్టుచున్నారు. అట్టి అనవసరకర్చులను యీవిధముగ సార్థకమైన, ధనార్జనము నిర్మాణమును పెట్టింపవచ్చును.

భీమాకంపెనీల ఏజెంట్ల నిర్వాహముగు ప్రజాసేవయేకాని వేరుకాదు. భీమాకంపెనీలు నిరుద్యోగసమస్యను చాలవరకుతగ్గించును. ఇవి యితరబ్యాంకులలోని, నిధులకేర్చు సంఘముందలి వారికన్న మిక్కిలి గౌరవాస్పదమును,బాధ్యతగలదియు, ఆకర్షణీయమైనపదవిని, తన యేజెంట్లకిచ్చుచున్నవి అవినవాదనయుండదు.

హిందూదేశము, ౪౦, కోట్ల ప్రజలు గలదగుటవ. తరయందుబుట్టిన ౪౦౦, భీమాకంపెనీలకలిగియుండవచ్చును. ఇట్టిసంతోషమును, జయమును నిలుపబెట్టుటకు, అన్ని భీమాకంపెనీలతో సంబంధమును, వాని భీమాదారులతో సంబంధముగల అఖిలభారత భీమాకంపెనీల సంఘమొకటి యేర్పాటు చేయవలెను. అట్టి సంఘము, అనవసరమగు పోటీయందలి పోటాపోటీలమదొలగించి, వీని చట్టములు సవరించి,పుంచివాటిన పెట్టును.

సేవయే విధి

హైదరాబాదు, బీరారుల ప్రభువగు H. E. H. ది నైజాం ప్రభువు, తనప్రజలకును తన్ను ప్రేమించుచూ సాధారపడియుండువారికిని తాను సామాన్య జీవనము చేయుచు, జాతినీతిమానములు లేకుండ, జనులనందరిని ఒకరీతిధముగజూచుచు, ధనార్జన, సౌకర్యకరమై, బాధలేనిదైన, ఆశానిధియనదగు, భీమాలను గురించి నచ్చచెప్పుడు సేవయే ప్రతిజాతి మానవులకును, ముఖ్యమని పెలువుట చాల అశ్చర్యకరముగను, మనోరంజకముగను న్నది.

ఇట్టి ప్రభుని కీర్తదిగంత విశ్రాంతయుగను, ఆచంద్రార్కముగ నుండుగాకయని దేవుని ప్రార్థించవలసి యున్నది.

మనప్రజలపైన, బీదరికపు బాధలేకుండుట చేయుటకు భీమాచేయించుటయే లాభకరమును, రక్షణీయము అయియున్నది. ఇది అననుకూలములచే అప్పుడప్పుడు సంభవించుకష్టముల దొలగించును. అటులగానియెడల హానిసండి, ప్రజలనుద్ధరించును.

బాధపడి, నయము చేసుకొనుటకన్న, బాధరాకుండజూచుటయే మంచిదియనికూడ చెప్పబడియున్నది.

Printed and Published by G, Ramakrishna Reddy at the Golkonda PowerPress Hyderabad. Editor K. Balakrishna Reddy,